తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463


# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 256 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 25 డిసెంబర్ 2023 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.





# పరీక్షల తేదీలపై అభ్యర్థుల్లో అయోమయం!

2 లో..

హైదరాబాద్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండు లక్షల ఉద్యోగాలపై నిరుద్యోగులకు చాలా ఆశలున్నాయి. ఆ పార్టీ మొదటి క్యాబినెట్‌లోనే మెగా డీఎస్సీ అన్న హామీ ఇప్పటికీ అమలుకాలేదు. సాంకేతికపరమైన కారణాలతో దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఉండకపోవచ్చు. అయితే ప్రస్తుత ప్రభుత్వం కొన్నిపరీక్షలపై నిరుద్యోగులకు స్పష్టతనివ్వాల్సిన అవసరం ఉన్నది. ముఖ్యంగా ఎన్నికల నేపథ్యంలో వాయిదాపడిన గ్రూప్-2 పరీక్ష యథావిధిగా కొనసాగించినా లేదా కొనసాగించకపోయినా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నది.

నిజానికి గ్రూప్-2 పరీక్షను ఆగస్టు 29,30 తేదీలలో నిర్వహించడానికి కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ప్రిపరేషన్‌కు సమయం సరిపోలేదని పరీక్షలు వాయిదా వేయాలన్న అభ్యర్థుల డిమాండ్ మేరకు కమిషన్ నవంబర్ 2, 3 వ తేదీలకు రీషెడ్యూల్ చేసింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో మరోసారి గ్రూప్-2 వచ్చే ఏడాది జనవరి 6,7వ తేదీలకు వాయిదా పడిన సంగతి తెలిసిందే.

## రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు జన్మదినాన్ని క్రైస్తవ సోదరసోదరీమణులు పండుగలా ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని కేసీఆర్ అన్నారు. శాంతి సౌభ్రాతృత్వం కరుణ క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు.

## ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రుల నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం




2 లో..

## రెజ్లింగ్ సమాఖ్య రద్దును ఆహ్వానిస్తున్నా

ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ఎమ్మెల్సీ కవిత



2 లో..

## రాష్ట్రంలో మరోమారు సివిల్ సర్వెంట్ల బదిలీలు

ఏడుగురుని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ



2 లో..

# స్వేదపత్రం విడుదల చేసిన బీఆర్ఎస్ పార్టీ

తమ పాలన గురించి వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజంటేషన్

నిజాలు తెలియాలన్న ఉద్దేశంతో స్వేద పత్రం రిలీజ్ చేస్తున్నాం :కేటీఆర్




2లో..



## ప్రభుత్వ ఉద్యోగి ఐఏఎస్ యే కానీ అటెండర్ కాదా..

కింద ఉద్యోగితో బూట్లు మోయించిన జిల్లా కలెక్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోలు, వీడియోలు

2

## ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం

రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



.. వివరాలు 2లో




## గ్యారంటీల అమలుకు తంబ్ రూల్‌గా వైట్‌రేషన్ కార్డు కీలకం

ప్రభుత్వం విధివిధానాలను ఖరారు చేయనున్నట్లు సమాచారం

.. వివరాలు 2లో



# పరీక్ష తేదీలపై అభ్యర్థుల్లో అయోమయం

**మొదటి పేజీ తరువాయి**

గ్రూప్-2, 3 కలిపితే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రక్రియను ప్రభుత్వం యథావిధిగా కొనసాగిస్తే అభ్యర్థుల కోణం చూసినప్పుడు వాళ్లు సంతృప్తి పడే అవకాశాలు లేవు. పోస్టుల సంఖ్య పెంచాలని వారు కోరుతున్నారు. ఒకవేళ ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుంటే ఉన్న నోటిఫికేషన్‌కు అనుబంధంగా సప్లిమెంటరీ నోటిఫికేషన్ విడుదల చేసి ముందు దరఖాస్తు చేసుకోని వారికి తిరిగి అవకాశం లభిస్తుంది. అదే జరిగితే ప్రస్తుతం షెడ్యూల్ ప్రకారం జరగదు. పోస్టుల సంఖ్య పెరిగితే నిరుద్యోగుల నుంచి కూడా వ్యతిరేకత రాకపోవచ్చు. కానీ పోస్టులు పెంచకుండా ప్రస్తుత షెడ్యూల్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా సర్వీస్ కమిషన్ ప్రక్షాళన తర్వాతే కొత్తబోర్డు ఆధ్వర్యంలోనే పరీక్షలు నిర్వహిస్తామంటే అది మరిన్ని సమస్యలు తెచ్చిపెడుతుంది. యూపీఎస్సీలో ఆలిండియా సర్వీస్, గ్రూప్-ఏ, బీ సర్వీస్‌లు ఉంటాయి. వీటన్నింటికి కలిపి ఒకే పరీక్ష ఉంటుంది. ఇదే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనుసరించి గ్రూప్-2, 3 రెండింటిని కలిపితే రెండు వేల వరకు పోస్టులు ఉంటాయి. కనుక యథావిధిగా పరీక్షలు కొనసాగించాలనుకుంటే యూపీఎస్సీ పద్ధతిలో ఒకే పరీక్ష నిర్వహించినా ఇబ్బంది ఉండదు. అలాగే ఇయర్ క్యాలెండర్ ప్రకటించి ఎప్పుడు ఏ పరీక్ష నిర్వహిస్తారో కూడా తెలియజేస్తే నిరుద్యోగులు కూడా సంతృప్తిపడవచ్చు అనేది నిపుణుల అభిప్రాయం.

డీఎస్సీ పై అదే సస్పెన్స్ గత ప్రభుత్వం5089 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించిన డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు చివరి తేదీని అక్టోబర్ 21 వరకు అని నోటిఫికేషన్‌లో పేర్కొన్నప్పటికీ అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు మరో వారం గడువును పెంచి 28 వరకు పొడిగించారు. ఆ పరీక్ష తేదీలను అధికారికంగా ప్రకటించకపోయినా డిసెంబర్‌లో జరుగుతాయిన అనుకున్నారు. కానీ ఎన్నికల నేపథ్యంలో ఆ పరీక్షలు కూడా వాయిదాపడ్డాయి. అయితే



ప్రభుత్వం ప్రకటించిన పోస్టులపై నిరుద్యోగ అభ్యర్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కొన్ని జిల్లాల్లో పోస్టులు లేవని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్టు మెగా డీఎస్సీపై చాలా ఆశలు పెట్టుకున్నారు. టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియను ఆరు నెలల్లో పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.ఎన్ని పోస్టులు పెరుగుతాయి? ప్రస్తుత నోటిఫికేషన్‌కు అనుబంధంగా మరో నోటిఫికేషన్ ఇస్తారా? లేక దాన్ని రద్దు చేసి మరో నోటిఫికేషన్ ఇస్తారా? వీటిపై కూడా స్పష్టత రావాల్సి ఉన్నది.

త్వరగా తేలకపోతే లోక్‌సభ ఎన్నికల తర్వాతే డీఎస్సీకి సంబంధించి నిర్ణయం ప్రభుత్వ పరిధిలో ఉంటుంది. కానీ సర్వీస్ కమిషన్ స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ. పరీక్షలపై నిర్ణయాధికారం కమిషన్‌కే ఉంటుంది. దీనిపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. సర్వీస్ కమిషన్ ఉన్నతాధికారులు ప్రభుత్వంతో దీనిపై వారం రోజులుగా చర్చలు జరుపుతున్నా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. దీంతో పరీక్షల తేదీలపై అభ్యర్థుల్లో అయోమయం నెలకొన్నది. ఇప్పుడు కోచింగ్‌లు అన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. యాప్‌ల ద్వారా కోచింగ్ ఇస్తున్నారు. వాళ్లు అభ్యర్థులు సన్నద్ధంగా ఉండాలని సూచిస్తున్నారు. దీంతో ప్రభుత్వం వీలైనంత త్వరగా దీనిపై క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది. ఎందుకంటే లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నాయి. జనవరి, ఫిబ్రవరి నెలల్లో పరీక్షల నిర్వహణ సాధ్యం కాకపోతే మళ్లీ లోక్‌సభ ఎన్నికల తర్వాతే జరపాల్సి ఉంటుంది.

## ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం


సూర్యాపేట, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిన పెడుతూనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రామ సభల ద్వారా ఎంపిక చేసిన అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర సర్కారు డిసెంబర్ ఈ నెల 27న ప్రజలకు తీపి కబురు చెప్తుందని ఆయన వెల్లడించారు. శనివారం మంత్రి పొంగులేటి సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో రామస్వామి గట్టు వద్ద ఇందిరమ్మ మోడల్ కాలనీని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఇతరఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంబంధిత శాఖపై అధ్యయనం చేయడానికి మొదటిసారి హుజూర్ నగర్ లో పర్యటించానని పొంగులేటి చెప్పారు. కాంగ్రెస్ హయాంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని చెప్పారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. హుజూర్ నగర్ మోడల్ కాలనీలో 2 వేల160 ఇండ్లను పూర్తి చేసి.. 3 నెలల్లో అర్హులకు అందిస్తామని, హుజూర్ నగర్ నుంచే తెలంగాణలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీకి శ్రీకారం చూడతామని హామీ ఇచ్చారు. కాళేశ్వరం, సీతారామ మేడిగడ్డ ప్రాజెక్టులపై విచారణ చేయిస్తామని, బాధ్యులు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 6.71లక్షల కోట్ల అప్పు చేసిందని, ఆ డబ్బులను ఏం చేశారో కూడా చెప్పలేదన్నారు. తప్పులను కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కబ్జా భూములను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని.. నిరుపేదలకు పంచుతుందన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి ఐఏఎస్ యే కానీ అటెండర్ కాదా..



జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): పదవులు వ్యక్తులకు గౌరవాన్ని తెచ్చిపెట్టడం కాదు, ఏ వ్యక్తి అయినా ఏదైనా హోదాలో ఉంటే ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా లేదంటే గుర్తింపు, గౌరవం తెచ్చే విధంగా ప్రవర్తించాలి. కాని తెలంగాణలో ఓ ఐఏఎస్ ఆఫీసర్ చేసిన చిన్న పొరపాటు కారణంగా ఇప్పుడు సోషల్ మీడియాలో విమర్శలు ఎదుర్కొంటున్నారు. తన కింద పని చేసే ఉద్యోగితో తన బూట్లు మోయించడంతో నెటిజన్లు సదరు జిల్లా కలెక్టర్ వ్యవహార తీరును తీవ్రంగా తప్పు పడుతున్నారు. ఆ దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వైరల్ చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తన కింద పని చేస్తున్న అటెండర్‌తో బూట్లు మోయించడం వైరల్ గా మారింది. జిల్లా మొత్తానికి అధికారి హోదాలో ఉన్న వ్యక్తి పొరపాటు చేయడం ఇప్పుడు వివాదాస్పదమవుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తన బూట్లను అటెండర్ తో మోయించారు. జిల్లా కేంద్రంలోని ఓ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ఈ ఘటన చోటుచేసుకుంది. చర్చి ప్రాంగణంలోకి బూట్లు వేసుకొని ప్రవేశించిన కలెక్టర్ ఆ వెంటనే తన షూలను విప్పి పక్కనే ఉన్న అటెండర్ చేతికి అందించారు. కలెక్టర్ ధఫేదార్ వాటిని తీసుకెళ్లి చర్చి బయట వదిలి వచ్చారు. అక్కడ ఉన్నవారు ఈ ఘటనను సెల్ ఫోన్ లో రికార్డు చేసి సోషల్ మీడియాలో అప్ లోడ్ చేశారు. దీంతో ఈ ఫొటోలు, వీడియోలు వైరల్ గా మారాయి. ఐఏఎస్ వంటి ఉన్నతమైన విద్యను అభ్యసించిన జిల్లా అధికారి ఈవిధంగా ప్రవర్తించడం చర్చనీయాంశమైంది. అటెండర్‌తో తన బూట్లు మోయించడం చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. కలెక్టర్ అయినా, అటెండర్ అయినా అందరూ ప్రభుత్వ ఉద్యోగులేనని, తోటి ఉద్యోగిని ఇలా కించపరచడం సరికాదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే ఈఘటనపై కలెక్టర్ కూడా వివరణ ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

## స్వేదపత్రం విడుదల చేసిన బీఆర్ఎస్ పార్టీ




హైదరాబాద్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పాలనపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రాలను రిలీజ్ చేస్తుండటంతో, ఈ వంకతో తమపై బురద చల్లుతున్నారంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ భవన్‌లో స్వేదపత్రం పేరుతో తమ పాలన ఎలా సాగిందో వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో అద్భుతమైన పరిపాలన సాగించిందన్న కేటీఆర్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను ఖండించే ఉద్దేశంతో ప్రజలకు నిజాలు తెలియాలన్న ఉద్దేశంతో ఈ స్వేద పత్రం రిలీజ్ చేస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. విధ్వంసం నుంచి వికాసం, సంక్షోభం నుంచి సమృద్ధివైపు తమ ప్రయాణం సాగిందని కేటీఆర్ వివరించారు. గత పాలకులు 60 విధ్వంసానికి పాల్పడగా గత పదేళ్లలో మంచి పాలన అందించామని కేటీఆర్ అన్నారు. 40 నిమిషాల పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో ఆయన సమైక్య పాలనలో దశాబ్దాలపాటూ తెలంగాణ దగా పడిందని తెలిపారు. అన్ని రంగాల్లో నేరపూరిత నిర్లక్ష్యం జరిగింది అన్నారు. వలసలు, ఆత్మహత్యలు, కరవులకు తెలంగాణ కేరాఫ్ అయ్యిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ నాయకత్వం చేవచచ్చిందన్న కేటీఆర్, సమైక్య పాలకులకు తొత్తులుగా మారారని ఆరోపించారు. ప్రజల బతుకులపై, సంస్కృతిపై దాడి జరిగింది అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పటిష్టమైన ప్రణాళికలు రూపొందించుకున్నామని కేటీఆర్ తెలిపారు. కరెంటు సంక్షోభం, నీటి కొరత, పేదరికం, శాంతిభద్రతల కొరత ఇలా ఎన్నో సవాళ్లు ఉండగా వాటన్నింటినీ సమర్థంగా ఎదుర్కొంటూ ముందుకు సాగామని కేటీఆర్ తెలిపారు. విఫల రాష్ట్రంగా మారిన తెలంగాణను సమర్థంగా తీర్చిదిద్దామన్నారు. కరోనా కారణంగా రెండేళ్లపాటూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందనీ, నోట్ల రద్దు కారణంగా మరో పెద్ద దెబ్బ తగిలిందనీ, ఇవన్నీ తీసేయగా ఆరున్నర ఏళ్లపాటూ తాము పాలన సాగించగలిగామని కేటీఆర్ తెలిపారు. పేదరికం నుంచి పేదల్ని పైకి తీసుకొచ్చేందుకు రకరకాల పథకాలు తెచ్చి ఇదే ప్రాధాన్య అంశంగా చేర్చుకున్నామని కేటీఆర్ తెలిపారు. తర్వాత కరెంటు సప్లైని రెండో ప్రాధాన్య అంశంగా చేసుకున్నామన్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి బయటపడేయడం మూడో ప్రాధాన్యంగా మార్చుకున్నామన్నారు. 2013-14లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,12,163 ఉండగా... తాము పదేళ్లలో తలసరి ఆదాయాన్ని రూ.3,17,115గా చేశామన్నారు కేటీఆర్.

## రెవెన్యూ చట్టాన్ని సవరిస్తూ రికార్డులను డీసెంట్రలైజ్ చేయాలి

*తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ డిమాండ్*

హైదరాబాద్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): కొత్త రెవెన్యూ చట్టాన్ని సవరించి భూ రికార్డుల నిర్వహణను డీసెంట్రలైజ్ చేయాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) డిమాండ్ చేసింది. రైతుల సమస్యలు, ప్రయాసలను తొలగించేందుకు అప్పీలేట్ అథారిటీని నియమించాలని, ప్రజలకు సేవలు ఫాస్ట్‌గా అందేలా, రెవెన్యూ ఉద్యోగుల ఇబ్బందులను తొలగించేలా మార్పులను చేయాలని కోరింది. తూంకుంటలో ట్రెసా ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగుల సదస్సును నిర్వహించారు. సదస్సుకు టీజేఎస్ చీఫ్ ప్రొఫెసర్ కోదండరాం హాజరు కాగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సందేశాన్ని పంపించారు. సదస్సులో మొత్తం 9 తీర్మానాలను ఆమోదించారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు, పట్టాదారులు, రెవెన్యూ ఉద్యోగులు చాలా కష్టాలు పడ్డారని పొంగులేటి అన్నారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగులు సమర్థంగా పని చేసి రైతులు, పట్టాదారుల ఇబ్బందులను తొలగించాలని సూచించారు. రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని కోదండరాం చెప్పారు. అస్తవ్యస్తమైన భూరికార్డుల నిర్వహణలో మార్పులు తేవాలని సూచించారు. సదస్సులో ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు పడిగెల రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు బాణాల రాంరెడ్డి సహా 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు సహా రెండు వేలకుపైగా రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రుల నియామకం

హైదరాబాద్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు ఎన్. ఉత్తమ్‌కుమార్, మహబూబ్‌నగర్ జిల్లాకు దామోదర్ రాజనర్సింహ, ఖమ్మం జిల్లాకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీదర్‌బాబును నియమించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, హైదరాబాద్‌కు పొన్నం ప్రభాకర్, మెదక్ జిల్లాకు కొండ సురేఖ, ఆదిలాబాద్‌కు సీతక్క, నల్గొండకు తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ జిల్లాకు జూపల్లి కృష్ణారావును ఇన్‌చార్జి మంత్రులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్‌చార్జి మంత్రులు త్వరలో ప్రారంభం కానున్న ప్రజాపాలన అమలును సమీక్షిస్తారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు.


## రెజ్లింగ్ సమాఖ్య రద్దును ఆహ్వానిస్తున్నా

హైదరాబాద్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): కొత్తగా ఎన్నికైన భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ)ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడాన్ని ఆహ్వానిస్తున్నానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ట్వీట్ చేశారు. మన రెజ్లర్లు దేశానికి ఎంతో గర్వకారణంగా నిలిచారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. వాళ్లను చూసి ఎంతోమంది మహిళలు భారత్ తరఫున ప్రపంచ వేదికపై నిలవాలని కలలు కంటున్నారని పేర్కొన్నారు. అలాంటి వారికి న్యాయ, పారదర్శక వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం భారత రెజ్లింగ్ బలోపేతానికి ఒక మార్గంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రంలో మరోమారు సివిల్ సర్వెంట్ల బదిలీలు

హైదరాబాద్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఏడుగురు సివిల్ సర్వెంట్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఆరుగురు ఐఏఎస్‌లు, ఒక ఐపీఎస్ అధికారిని బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా జ్యోతి బుద్ధప్రకాశ్, ఎక్సైజ్ కమిషనర్‌గా ఇ.శ్రీధర్‌ను నియమించింది. అలాగే టీఎస్ఐఐసీ ఎండీగా ఇ.శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హోలికేరిపై వేటు వేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆమెకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. జీఏడీకి రిపోర్టు చేయాలని ఆదేశించింది. భారతి స్థానంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా గౌతమ్ పొత్రుకు బాధ్యతలు అప్పగించింది. ఇంటర్ బోర్డు కార్యదర్శిగా శృతి ఓజా, గిరిజన సంక్షేమ డైరెక్టర్‌గా ఈవీ నర్సింహారెడ్డిని నియమించింది. ఇక పౌరసరఫరాల కమిషనర్‌గా దేవేంద్ర సింగ్ చౌహాన్(ఐపీఎస్)కు బాధ్యతలు అప్పగించింది.

## గ్యారంటీల అమలుకు తంబ్ రూల్‌గా వైట్‌రేషన్ కార్డు కీలకం




హైదరాబాద్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలుకు తంబ్ రూల్‌గా వైట్‌రేషన్ (తెల్లరేషన్) కార్డును తీసుకోనున్నట్టు సమాచారం. దీనిపై రెండు, మూడు రోజుల్లో విధివిధానాలను ప్రభుత్వం ఖరారు చేయనున్నట్టు తెలుస్తోంది. వివరాల ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుపై కీలక నిర్ణయం తీసుకోనుంది. ఈనెల 28వ తేదీ నుంచి తెలంగాణవ్యాప్తంగా ప్రజాపాలన సభలను నిర్వహించనుంది. ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించనుంది. అయితే, ఈ పథకం లబ్ధి చేకూరలంటే రేషన్‌కార్డు తప్పనిసరి చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. వైట్ రేషన్ కార్డు లేకపోతే పథకం లబ్ధికి వారిని అనర్హుడిగా ప్రభుత్వం లెక్కలోకి తీసుకోనున్నట్టు సమాచారం.